జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం - ప్రజల కోసం

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న ప్రజాజ్యోతి జాతీయ దినపత్రికకు నిజామాబాద్ జిల్లావ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

సంప్రదించవలసిన నెంబర్లు
9493175691, 9908327950
7989694528, 9440231967



జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజా జ్యోతి

ప్రతి అక్షరం- ప్రజల కోసం

## నిజామాబాద్

బుధవారం, 3, జులై 2024 | 3 పేజీలు




## అస్తవ్యస్తంగా మారిన రోడ్డు



– పట్టించుకునే నాధుడే లేడు...

రుద్రూర్, జూలై 2 (ప్రజా జ్యోతి) : రుద్రూర్ మండల కేంద్రంలోని కుమ్మరి గల్లి వద్ద అంగడి బజార్ కు వెళ్లే రహదారి పక్కనే ఉన్న మరొక రహదారి బురద మయంతో అస్తవ్యస్థంగా మారిందని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. వర్షానికి దోమలు వ్యాప్తి చెంది పలు రోగాల భారిన పడుతున్నామన్నారు. ఈ రోడ్డు గుండా వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. ఈ రోడ్డు దుస్థితి గురించి పంచాయతీ కార్యదర్శికి విన్నవించిన పట్టించుకోవడం లేదని స్థానిక ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి ఈ రోడ్డు పై మొరం వేయించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# తెలంగాణ ప్రజలకు సర్కార్ డబుల్ ధమాకా




2 నెలల్లో
కొత్త రేషన్ కార్డులు, ప్రతి మహిళకు
నెలకు రూ...2500

2లో..

సిరికొండ జూలై 2 (ప్రజా జ్యోతి): తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం.. ఎన్నికల వేళ ఇచ్చిన హామీలన్నింటిని ఒక్కొక్కటిగా అమలు చేసుకుంటూ వెళ్తుంది. అధికారంలోకి రాగానే.. ముందుగా వెంటనే మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం పథకం అమలు చేసింది. ఆ తర్వాత ఆరోగ్యశ్రీ మొత్తాన్ని 10 లక్షల రూపాయలకు పెంచింది. ఆ తర్వాత మహాలక్ష్మి పథకంలో భాగంగా పేద కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత కరెంట్‌తో పాటు.. రూ. 500లకే గ్యాస్ సిలిండర్ హామీలను ప్రారంభించారు. ఈ ఏడాది అనగా 2024, మార్చి 1వ తేదీ నుంచి ప్రజలకు ఈ రెండు హామీలు అందుబాటులోకి వచ్చాయి. ఇక మహాలక్ష్మి పథకంలో మరో స్కీం పెండింగ్‌లో ఉంది. అదే 18 ఏళ్లు నిండిన మహిళలందరికి నెలకు 2500 రూపాయలు ఇచ్చే స్కీం. త్వరలోనే దీన్ని అమలు చేయబోతున్నట్లుగా కాంగ్రెస్ సర్కార్ ప్రకటించింది. అలానే తెల్ల రేషన్ కార్డుల మంజూరుకు సంబంధించి కూడా కీలక నిర్ణయం తీసుకోబోతున్నట్లు తెలుస్తోంది.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



సిరికొండ జూలై 2 (ప్రజా జ్యోతి):
రానున్నది వర్షాకాలం,వర్షాలు అధికంగా కురిస్తే వాతావరణంలో మార్పులు సంభవించి విద్యార్థులకు,ప్రజలకు కొత్తనీరు కావటంతో వెంటనే వ్యాధులు ప్రభలుతాయని,సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని మండల వైద్య అధికారి డాక్టర్ అరవింద్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎస్టీ ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు ఉపాధ్యాయులకు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. ముందుగా ఆయన మాట్లాడుతూ.... వర్షాకాలంలో సంభవించే మార్పుల వలన విద్యార్థులకు జలుబు, జ్వరాలు సంభవిస్తాయని అదేవిధంగా ఆశ్రమానికి చుట్టుప్రక్కల చెట్లు చీదర ఉండటంతో పాములు,తేళ్లు హాస్టల్లోకి చొరబడి విద్యార్థులకు హాని చేసే ప్రమాదం ఉందని అందుకోసమే జాగ్రత్తలు పాటించాలని వర్షాలు కురిసినప్పుడు నీరు గుంతలలో నిల్వ ఉండ కుండ చూసుకోవాలని అదేవిధంగా నీటి గుండిలలో నీటి పైన మూతలు శుభ్రంగా ఉంచాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కల్పన, ఏఎన్ఎం లు, సూపర్వైజర్లు మరియు సిబ్బంది విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజలకు సర్కార్ డబుల్ ధమాకా

మొదటి పేజీ తరువాయి

పెండింగ్ హామీల అమలుకు రెడీ అయ్యింది కాంగ్రెస్ సర్కార్. ఇన్నాళ్లు ఎన్నికల కోడ్ అమల్లో ఉండటంతో.. పలు హామీల అమలు ఆగిపోయింది. ఇప్పుడు అది పూర్తవ్వడంతో.. హామీల అమలు దిశగా అడుగులేస్తోంది. పలు హామీల అమలుకు సంబంధించిన విధివిధానాలు సిద్ధం చేస్తోంది. ఈ క్రమంలో మరో రెండు నెలల్లోగా అనగా జూలై, ఆగస్టు నాటికి మహిళలకు నెలకు 2500 రూపాయలతో పాటుగా తెల్ల రేషన్ కార్డుల మంజూరు ఉండబోతున్నట్లు తెలుస్తోంది. రానున్న రెండు నెలల్లోగా ఈ స్కీమ్ అమలు చేయాలని సర్కార్ భావిస్తోందట. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయబోయే అనేక పథకాలకు తెల్ల రేషన్ కార్డు కీలకం కానుంది. అందుకే వాటి మంజూరుకు రెడీ అవుతున్నారు. అధికారులు ఇంటింటి సర్వే చేసి తెల్ల రేషన్ కార్డు కలిగి ఉన్న మహిళలకు ప్రతి నెల 2500 రూపాయలు అందేలా చర్యలు తీసుకోబోతున్నారట. 18 ఏళ్ళు నిండిన ప్రతి పేద మహిళకు ఈ స్కీం వర్తించేలా మార్గదర్శకాలు రూపొందిస్తున్నారట. మహాలక్ష్మి పథకానికి తెల్ల రేషన్ కార్డుతో లింక్ ఉండటంతో ముందుగా కొత్త రేషన్ కార్డులు జారీ చేసి ఆ తర్వాత ఈ స్కీం అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తోన్నట్లు తెలుస్తోంది. ఇక రానున్న రెండు నెలల్లో ఈ ప్రక్రియ పూర్తి కానుందని తెలుస్తోంది.నిజానికి తెల్ల రేషన్ కార్డుల కోసం తెలంగాణ ప్రజలు ఎంతగానో ఎదురు చూస్తున్నారు. రెండు నెలల్లో వీటిని అమలు చేస్తే.. జనాలకు ఎంతో ఊరట కలగనుంది. అలానే మహాలక్ష్మి స్కీమ్ అందరికీ వర్తించకపోవచ్చని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. తెల్ల రేషన్ కార్డు ఉన్నా కూడా.. ప్రభుత్వం నుంచి ఎలాంటి ఫించను పొందని మహిళలకు మాత్రమే ఈ సాయం అందుతుందని అంటున్నారు.

# వ్యవసాయ పంటలకు కనీస మద్దతు ధరల చట్టం చేయాలి

- తెలంగాణ రైతు సంఘం డిమాండ్

జమ్మికుంట, జూలై2( ప్రజా జ్యోతి):



కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కనీస మద్దతు ధరల చట్టాన్ని అమలు చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులుమిల్కూరి వాసుదేవ రెడ్డి డిమాండ్ చేశారు. జమ్మికుంట పట్టణంలోని స్థానిక గాంధీ చౌరస్తా లో మంగళవారం మండల కమిటీ ఆధ్వర్యంలో ప్లే కార్డులతో కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వాసుదేవరెడ్డి మాట్లాడుతూ ఇటీవల ప్రకటించిన మద్దతు ధరలు సహే తుకంగా లేవన్నారు. రోజు రోజుకు పెరుగుతున్న రైతుల పెట్టుబడిని పరిగణలోకి తీసుకోలేదని, వెంటనే ప్రకటించిన ధరలను సవరించాలని డిమాండ్ చేశారు. గత ఏడాది నిర్ణయించిన మద్దతు ధర కేవలం ఐదు శాతం మాత్రమే పెంచారని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ ఉత్పత్తి ఖర్చులు 25 శాతం పెరిగాయి అన్నారు. కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ ఉత్పత్తి ఖర్చులు తగ్గించి చూపిస్తుందని అన్నారు. పండించే అన్ని రకాల పంటలకు మద్దతు ధరలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అన్ని రకాల పంటలకు మద్దతు ధరలు నిర్ణయించి అమలు చేయాలని అన్నారు.. కూరగాయలకు కూడా మద్దతు ధరలు నిర్ణయించాలన్నారు. మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు అమలు చేసి కనీస మద్దతు ధరల చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు... రైతు వ్యతిరేక విధానాలు అనుసరిస్తున్న కేంద్ర బిజెపి ప్రభుత్వ ప్రజా ప్రతినిధులను ఎక్కడికక్కడ నిలదీయాలి అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బాసిర సంపత్ రావు, సహాయ కార్యదర్శి శీలం అశోక్, నాయకులు కొప్పుల శంకర్,జక్కుల రమేష్, రావుల ఓదెలు, కుమార్, సమ్మయ్య, సంజీవ్, పోచయ్య, కరుణాకర్, రమేష్ పాల్గొన్నారు.

# బదిలీ అయిన టీచర్లను వెంటనే రిలీవ్ చేయండి

– ఎస్ టి యు

ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:
సుదీర్ఘకాలం బదిలీల కోసం వేచి చూసి, ప్రస్తుతం తాము పనిచేస్తున్న ప్రదేశం నుండి బదిలీ అయిన ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయాలని ఎస్ టి యు జిల్లా శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి ఆర్ శ్రీనివాస్, కట్ట రవీంద్ర చారి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. అంతర్గత రేషనలైజేషన్తో ఎస్ జి టి ఉపాధ్యాయులకు తీవ్ర నష్టం వాటిల్లిందని వారు చెప్పారు.రేషనలైజేషన్ ద్వారా బదిలీలు నిర్వహించినప్పటికీ, తిరిగి విద్యార్థుల సంఖ్య, రిలీవర్ పేరుతో వారు బదిలీ అయిన స్థానంలో చేరకుండా నిలువరించడం సమంజసం కాదన్నారు. వెంటనే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి, తగినంత మంది విద్యా వాలంటీర్లను నియమించి, బదిలీ అయిన టీచర్లను సత్వరం రిలీజ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. డీఎస్సీ ప్రక్రియను వేగవంతం చేసి పాఠశాలల్లో ఉపాధ్యాయ ఖాళీలు లేకుండా చేయాలని కోరారు. ఒకవైపు జీరో పాఠశాలలు తెరిచే ప్రయత్నం చేస్తూ, మరోవైపు ఉపాధ్యాయుల సంఖ్యను కుదిస్తూ, జరిపిన రేషనలైజేషన్ విధానాన్ని వారు ఖండించారు.ప్రస్తుతం బదిలీ అయిన ఉపాధ్యాయులందరికీ న్యాయం చేయాలని వారు కోరారు.

# ప్రజలకు మెరుగైన సేవలందించాం

బోధన్,జూలై 02(ప్రజా జ్యోతి) :



గ్రామాలలో తమను ఎన్నుకున్న ప్రజలకు మెరుగైన సేవలు అందించామని బోధన్ మండల ఎంపీటీసీలు జెడ్పీటీసీ అన్నారు.పదవి కాలం పూర్తి అయిన సందర్భం గా మంగళ వారం మండల పరిషత్ కార్యాలయంలో వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కేంద్ర సహకార బ్యాంకు డైరెక్టర్ గంగా రెడ్డి మాట్లాడుతూ ఎంపీటీసీ లు గ్రామాలలో ప్రజా సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించడంలో కృషి చేశారని అన్నారు.ఈ సందర్భంగా ఎం పి టి సి లను ఘనం గా సన్మానించారు.ఈ కార్యక్రమం లో జడ్ పి టి సి లక్ష్మి గంగారెడ్డి,ఎం పి పి సావిత్రి రాజేశ్వర్, తాహాసీల్దర్ గంగాధర్, ఎం పి డి ఓ తది తరులు పాల్గొన్నారు.

# సొసైటీ నూతన భవన నిర్మాణానికి భూమి పూజ

బోధన్,జూలై 02(ప్రజా జ్యోతి) :



బోధన్ మండలం లోని అమ్దపూర్ సహకార సంఘం నూతన భవన నిర్మాణానికి మంగళ వారం సొసైటీ చైర్మన్ గిర్దావర్ గంగా రెడ్డి భూమి పూజ చేసారు. రైతుల సంక్షేమం దిశగా నూతన భవన నిర్మాణం చేపడుతున్నట్లు ఆయన తెలిపారు.ఇరవై లక్షల వ్యయం తో ఈ భవనాన్ని నిర్మించ నున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్య క్రమంలో సొసైటీ సభ్యులు తిరుమలేష్,పిఆర్ ఎఈ సాయిలు,రాజు,సుభాష్ రెడ్డి అశోక్,సీఈవో రాజేశ్వర్, గ్రామ పెద్దలు జాయ నాగయ్య, హనుమంత్ రెడ్డి పోతన్న వెంకటేష్ ,జిలకరి జగదీష్,సాయి రెడ్డి,మాజీ సర్పంచ్ నవాతె సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# వర్షం రాకతో రైతుల్లో ఆనందోత్సవం

రెంజల్ ప్రజా జ్యోతి జూలై 02 :
వర్షం కోసం రైతుల ఎదురుచూపులు అనే శీర్షికను ప్రజా జ్యోతి ప్రచురించడం జరిగిన విషయం పాఠకులకు విధితమే. గత శనివారం నుండి ఆదివారం వరకు రెంజల్ మండలంలో సుమారు 15 నుంచి 20 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు. మంగళవారం మధ్యాహ్నం కూడా సుమారు 15 నుంచి 20 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు తాసిల్దార్ పేర్కొన్నారు. గత నాలుగైదు రోజుల నుండి వర్షాలు అడపా తడపగా పడుతుండడంతో రైతుల్లో ఆనందోత్సవం వ్యక్తం చేశారు. పొలాలను దుక్కిలి దున్ని, నారుమలను సిద్ధం చేసుకుని ఉన్న రైతులకు తేలికపాటి వర్షంతో పంటలు వేసుకోవచ్చని నమ్మకం రైతుల్లో కలిగించింది. జూన్ నెలలో పూర్తిగా ఎండాకాలం లాగా ఉండడంతో రైతులు భయంతో గురయ్యారు. నెల చివరి నుండి నేటి వరకు అడపతడప వర్షాలు పడడంతో రైతులు పొలాల ను వేసేందు కు సిద్ధమయ్యారు. బోరు బావుల్లో కూడా నీటి శాతం పెరుగుతుందన్నారు. వర్షం రాకతో రైతుల్లో ఆనందం కని పిస్తోంది.



# ఒక్క సైడ్ రోడ్డు వేసి మరో సైడ్ రోడ్డు వెయ్యని వైనం





**మాక్లూర్,ప్రజాజ్యోతి,జూలై 02**

చిక్లీ,జన్నేపల్లి మధ్య గల పెద్ద వాగు బ్రిడ్జి పై ఒక్క సైడ్ సీసీ రోడ్డు వేసి మరో సైడ్ సీసీ రోడ్డు వేయలేదు.మరో సైడ్ వేయని రోడ్డు పై గుంతలు పడటంతో ఒక్క సైడ్ వేసిన సీసీ రోడ్డు పైనే వాహన దారులు వెళ్ళడం జరుగుతుంది. దీనితో పలువురికి తీవ్రగాయాలయ్యాయి. నిత్యం రద్దీగా ఉండే ప్రాంతం కావడంతో వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షాలు పడుతుండడంతో బ్రిడ్జి పై గుంతలు పడటంతో వర్షపు నీరు రోడ్డు పైనే ఉంటుంది.ఇకనైనా ఆర్ అండ్ బి అధికారులు స్పందించి రోడ్డు వేయాలని వాహనదారులు,ప్రయాణికులు కోరుతున్నారు.



## ఆడపిల్లల ఆత్మరక్షణకు తైక్వాండో శిక్షణ

**సిరికొండ జూలై 2 (ప్రజా జ్యోతి):**

ప్రస్తుత సమాజంలో జరుగుతున్న నేరాలు, ఘోరాలకు ఆడపిల్లలు బలవుతున్నారని, పాఠశాలలకు వచ్చే ఆడపిల్లలకు ఆత్మరక్షణ కోసం పీఎం శ్రీ పథకంలో భాగంగా ఆడపిల్లలు తమ ఆత్మ రక్షణ కోసం తమని తాము కాపాడుకోవడానికి సెల్ఫ్ డిఫెన్స్ కార్యక్రమం (తైక్వాండో) మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో ప్రారంభించినట్లు ప్రిన్సిపాల్ పాల శ్రీనివాస్ తెలిపారు. ఈ అవకాశాన్ని ఆడపిల్లలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# డెంగీ, మలేరియా వ్యాధులపై అవగాహన ర్యాలీ

**రెంజల్ ప్రజా జ్యోతి జూలై 02 :**

జూలై నెలలో వర్షాల కారణంగా ప్రభావితమయ్యే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలంటూ డివిజనల్ సబ్ యూనిట్ ఆఫీసర్ వేంకటేశ్వర రావు సూచించారు.రెంజల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఆరోగ్య కార్యకర్తలకు మరియు ఆశ కార్యకర్తలకు సమావేశం నిర్వహించి సీజనల్ వ్యాధుల గురించి అవగాహన కల్పించారు.ఇంటి పరిసరాల్లో ఉన్న నీటి తొట్టిలను , కొబ్బరి చిప్పలను, పాత టైర్ల్ లను, వాడి పడేసినా పాత డబ్బలను సీసాలను, పాతకూలర్లను మొదలగు వాటిని పరిశీలించి, నీటి నిల్వలు ఉండకుండా చూసుకోవాలని, నీటి నిలవ వలన దోమలు తయారై దొమకాటు వలన మలేరియా, ఫైలేరియా, డెంగీ, చీకున్ గున్యా, మెదడు వాపు మొదలగు వ్యాధుల బారిన పడే అవకాశాలున్నాయని తెలిపారు. ప్రజలు కొద్దిపాటి జాగ్రత్తలతో ఆరోగ్యంగా ఉండాలంటే పరిసరాలను పరిశుభ్రముగా ఉంచుకోవాలని అన్నారు.అలాగే ఫ్రైడే డ్రై డే యొక్క ప్రాముఖ్యత ను తెలిపారు. ఈ కార్యక్రమములో ఆరోగ్య విస్తరణ అధికారి శ్రావణ్ కుమార్, పిహెచ్ఎన్ రాణి, సూపర్వైజర్ మలిమ్ బీ, ఆరోగ్య కార్యకర్తలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.



# ఎంపీపీకి ఘన సన్మానం

**సిరికొండ, జూలై 2 (ప్రజా జ్యోతి):**

సిరికొండ మండల ఎంపీపీగా గత ఐదు సంవత్సరాలుగా తను ఎనలేని సేవలను అందించిన మాలవత్ సంగీత రాజేందర్ మీ మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఘనంగా సన్మానించారు అనంతరం రాజేందర్ మాట్లాడుతూ తాను ఐదు సంవత్సరాల కాలంలో చేసిన పనులలో ఏదైనా లోపాలు ఉన్నట్లయితే సర్దుకుని పోవాలని అదేవిధంగా తనకు సహకరించిన ప్రతి గ్రామ పంచాయతీ సర్పంచులకు ఎంపీటీసీలకు అధికారులకు అనధికారులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు స్థానిక ఎంపీడీవో లక్ష్మీప్రసాద్ మాట్లాడుతూ.... రేపటితో పదవీకాలం ముగియనున్నందున ఎంపీటీసీలు ఎంపీపీ నీ ఘనంగా సన్మానించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు తోట రాజన్న, ఎంపీటీసీలు గాండ్ల సతీష్ పటేల్, తలారి గంగారం, భూక్య బూలి చందర్, మలవత్ లింగం, సంభేటి పావని మరియు మండల పర్యవేక్షకులు, జూనియర్ అసిస్టెంట్ సీనియర్ అసిస్టెంట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలలపై ప్రభుత్వం దృష్టి సారించాలి

**ప్రభుత్వ పాఠశాలలకు నూతన భవనాలు నిర్మించాలి: ఏఐఎస్ఎఫ్ ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వెంకటేష్**

**జమ్మికుంట, జూలై2( ప్రజా జ్యోతి):**

తెలంగాణ రాష్ట్రం లో ప్రభుత్వ పాఠశాలల భవనాలు శిథిలావస్థకు చేరుకున్నాయని వాటి స్థానంలో నూతన భవనాలు నిర్మించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రామరపు వెంకటేష్ ప్రభుత్వాన్ని కోరారు..ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి పిలుపులో మేరకు మంగళవారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో హుజురాబాద్ పట్టణం లోని పలు ప్రభుత్వ పాఠశాలలను సందర్శించారు...ఈ సందర్భంగా రామారపు వెంకటేష్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనంలో కోడిగుడ్డు ను కొన్ని పాఠశాలల్లో వేయడం లేదని, వెంటనే ప్రభుత్వం చొరవ తీసుకుని కోడిగుడ్డును అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. పాఠశాలలో మౌళిక సదుపాయాలు కల్పించాలన్నారు. మంచి నీటి సౌకర్యం లేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలల్లో ఫిల్టర్ వాటర్ ఏర్పాటు చేయాలని కోరారు.. పాఠశాలలో అటెండర్, పీటీ టిచర్ పోస్టులు భర్తీ చేయాలని పాఠశాలల్లో మౌళిక సదుపాయాలు కల్పించి ప్రభుత్వం చేపట్టి మన ఊరు.. మన బడి.. పథకం ద్వారా సమస్యలను పరిష్కరించి ప్రతి పాఠశాలలో ఈ పథకం వర్తించేలా ప్రభుత్వం చుడాలని వెంకటేష్ కోరారు..ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి కేశబోయిన రాము యాదవ్, మండల అధ్యక్షకార్యదర్శులు దోమ్మాటి వేణుగోపాల్, జూపాక శివమణి, మండల సహాయ కార్యదర్శి రాపెల్లి రోహిత్, నాయకులు సందీప్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## పాత్రికేయుని కుటుంబాన్ని పరామర్శించిన బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి



**జమ్మికుంట, జూలై2( ప్రజా జ్యోతి):**

కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పిసిసి మేంబర్ పత్తి కృష్ణారెడ్డి సోదరుడు పాత్రికేయుడు పత్తి విష్ణువర్ధన్ రెడ్డి ఇటీవల గుండెపోటుతో మృతి చెందగా విషయం తెలుసుకున్న బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి జమ్మికుంట మండల బీజేపీ నాయకులతో కలసి వారి కుటుంబ సభ్యులను పరామర్శచారు... ఈ సందర్భంగా గంగాడి కృష్ణా రెడ్డి మాట్లాడుతూ విష్ణువర్ధన్ రెడ్డి గత కొన్ని సంవత్సరాలుగా హుజురాబాద్ డివిజన్ పరిధిలో పాత్రికేయ రంగంలో పనిచేసి అనేక రకాల ప్రజా సమస్యలను వెలికి తీసి వాటిని ప్రభుత్వ దృష్టికి తీసుకుపోయి, ప్రజల పక్షాన నిలబడే వారని కొనియాడారు. వారి మృతి పత్రిక రంగానికి,ఈ ప్రాంత ప్రజలకు తీరని లోటు ఆని అన్నారు. విష్ణువర్ధన్ రెడ్డి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబానికి దేవుడు మనో ధైర్యం కల్పించాలని కోరారు. జిల్లా అధ్యక్షులు వెంట జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి, హుజురాబాద్ నియోజకవర్గం కన్వీనర్ మాడ గౌతమ్ రెడ్డి, మల్లేష్ జమ్మికుంట మున్సిపల్ మాజీ చైర్మన్ శీలం శ్రీనివాస్, పట్టణ ప్రధాన కార్యదర్శి పల్లపు రవి, కిసాన్ మోర్చా పట్టణ అధ్యక్షులు ఊడుగుల రవి కుమార్ తదితరులు ఉన్నారు

# సఫాయి అప్నావో బిమారీ భగావో

**కోరుట్ల జులై 02 (ప్రజాజ్యోతి)**



స్వచ్ఛ సర్వేక్షన్ 2024లో భాగంగా కోరుట్ల మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి ఆదేశాల మేరకు సఫాయి అప్నావో బిమారీ భగావో కార్యక్రమంలో భాగంగా కల్లూరు రోడ్డు లోని జిల్లా పరిషత్ హై స్కూల్ గర్ల్స్ నందు విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించి సఫాయి అప్నా భిమారి భగావో కార్యక్రమంపై అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమం జూలై 1 నుంచి ఆగస్టు 31 వరకు కొనసాగుతుంది. దీనిలో భాగంగా పాఠశాలలు మరియు అంగన్వాడి సెంటర్ల యందు పరిశుభ్రతపై దృష్టి సాధించడవే కాకుండా పట్టణ ప్రజలు తీసుకుంటున్న నీటి నాణ్యత పై కూడా శ్రద్ధను వహించాల్సిన అవసరం ఉంటుంది. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ గజానంద్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణమోహన్ ,హెల్త్ అసిస్టెంట్ ప్రవీణ్ కుమార్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మహేష్ కార్యాలయ సిబ్బంది మరియు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

